నిపుణ Guide to Excellence
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 10.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 275 ‖ వెల (Price) రూ.8.00 | అమావాస్య

ఆదివారం, సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 6-25. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం తిథి: అమావాస్య పగలు 2-30 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 1-54 వరకు. వర్జ్యం: ఉదయం 10-32 నుంచి ఉదయం 11-56 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-54 నుంచి సాయంత్రం 5-36 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 5-36 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-55 నుంచి రాత్రి 8-19 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



## భారత్ జయకేతనం

4-1తో సిరీస్ కైవసం
ధర్మశాలలో ఘన విజయం
5 వికెట్లతో అశ్విన్ విజృంభణ
ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 195 ఆలౌట్ › 12



## కరువుతో పంట కోత.. అన్నదాతకు మనోవ్యథ!

జనగామ జిల్లాలో కాల్వలు ఉన్నా గోదావరి నీరు విడుదల చేయకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లిస్తారని గంపెడాశతో నాటు వేసిన సిద్దెంకి గ్రామానికి చెందిన రైతు పుప్పాల కరుణాకర్ ఎకరం పొలానికి ఇప్పుడు నీళ్లు అందడం లేదు. పొట్టదశలో ఉన్న పొలం ఎండితే చూడలేక పశువులకు మేతగా వేస్తున్నాడు. పచ్చని పొలాన్ని కోయాలంటే మనస్సుకు బాధైతుందని ఆవేదన వ్యక్తం చేశారు. - జనగామ రూరల్



## రేషన్‌కార్డులో ఒక్కరికే జీరోబిల్లు

- 200 యూనిట్లు దాటితే మాకు సంబంధం లేదు
- వినియోగం అంతలోపు ఉండి బిల్లు వస్తే కట్టొద్దు
- 8న రికార్డుస్థాయిలో విద్యుత్తు వినియోగం
- 16,500 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు సిద్ధం
- వేసవిలో కరెంటుపై ప్రజలు నిశ్చింతగా ఉండొచ్చు
- వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించం
- ఈసారికి కొండలు, గుట్టలకు కూడా రైతుభరోసా
- 12న సున్నావడ్డీకే మహిళలకు రుణాలు ప్రారంభం
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి › 2

● ఆహ్వాన పత్రికే విసనకర్ర!



తమ ప్రభుత్వం క్షణకాలం కూడా పోకుండా విద్యుత్తును సరఫరా చేస్తున్నదని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డికి వాస్తవం బోధపడింది. ఆయన స్వయంగా పాల్గొన్న అధికారిక కార్యక్రమంలో 40 నిమిషాలపాటు కరెంటు పోవడంతో ఉక్కపోతకు గురయ్యారు. అరగంట గడిచినా కరెంటు జాడ లేకపోవడంతో అధికారులకు ఫోన్‌చేసి అసహనానికి గురయ్యారు. › 2

## కరెంటు కోతల గుట్టురట్టు

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో40 నిమిషాలపాటు కరెంటు కట్
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులకు పదే పదే ఫోన్‌చేసినా ఫలితం నిల్
- ఉక్కపోతతో అల్లాడిపోయిన ఎమ్మెల్సీ, అధికారులు, లబ్ధిదారులు

## కాంగ్రెస్ తెచ్చిన కరువు

కాలం తెచ్చిన కరువు కాదు

- కరెంటు కష్టాలు, ఎరువుల గోస, తాగునీటికి తండ్లాట
- సీఎం రేవంత్‌కు ప్రభుత్వాన్ని నడపటం చేతనైతలేదు
- మనం ప్రశ్నించకపోతే ప్రజల్ని ఐదేండ్లు మోసం చేస్తరు
- పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకగా బీఆర్‌ఎస్ గెలవాలి
- 12న జరిగే బీఆర్‌ఎస్ కదనభేరిని విజయవంతం చేయాలి
- తెలంగాణ గళం, బలం కేసీఆరే.. కార్యకర్తలతో కేటీఆర్



రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే మేడిగడ్డను రిపేర్ చేసి పంటలకు నీళ్లివ్వాలి. డిసెంబర్ 3న కేసీఆర్ సీఎం అయ్యుంటే దేశంలోని కాంట్రాక్టర్లందరితో మాట్లాడి మేడిగడ్డను బాగు చేయించి ఉమ్మడి జిల్లాలోని 13 మండలాలకు సాగు, తాగునీరందించేవారు. -కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వాన్ని నడపరాక, చేతకాక, పంటలకు నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇచ్చేందుకు ఇష్టం లేకపోవటం వల్లే పంటలెండుతున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే తారకరామారావు అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు అసలే కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని చెప్పారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలకేంద్రాల్లో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కరెంటు కష్టాలు, ఎరువుల గోస, తాగునీటికి తండ్లాటతో ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. కరువొచ్చి నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని సీఎం దొంగ మాటలు మాట్లాడుతున్నారని, గత వానకాలంలో రాష్ట్రంలో 14 శాతం అధిక వర్షపాతం నమోదైందని గుర్తుచేశారు. తరుముకొస్తున్న కరువుతో పంటలు ఎండిపోయి, నెర్రెలు వారుతున్న భూములతో రైతులు అరిగోస పడుతున్నారని, కేసీఆర్ ఉంటే గోసయ్యేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం కొట్టుకుపోయిందని, కేసీఆర్ రూ.లక్ష కోట్లు కరాబ్ చేసిండంటూ దిక్కుమాలిన మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాళేశ్వరం అంటే కాంగ్రెసోళ్లకు తెలిసింది సున్నా › 3వ పేజీలో



తమ పొలాలను ఇచ్చేది లేదంటున్న అప్పాయిపల్లి రైతులు

### మాకు పైసలొద్దు.. భూతల్లే మా బతుకు

మాకు 1.20 ఎకరాల భూమి ఉన్నది. 40 ఏండ్లుగా ఈ భూమి మీదే ఆధారపడి బతుకుతున్నం. నేను పీజీ వరకు చదువుకున్నా. ఏ ఉద్యోగం లేక వ్యవసాయం చేసుకుంటున్నం. మేం అభివృద్ధికి అడ్డుకాదు. కానీ మమ్మల్ని ఏం చేసినా భూములివ్వం. ఇంకా ఎక్కడైనా నిరుపయోగంగా ఉన్న భూములుంటే అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. బలవంతంగా భూములు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎకరానికి రూ.10 లక్షలు ఇస్తామన్నారు. మాకు పైసలొద్దు సారూ! జీవితాంతం బతుకుదెరువు కావాలి. - దొబ్బిల పకీరప్ప

## మీకు భూమిచ్చి.. మన్ను బుక్కాల్నా?

### కొడంగల్ కాలేజీకి భూములిచ్చేదే లేదు

- ఈ నేల తల్లే మా బతుకుకు ఆధారం
- 50 ఏండ్లుగా సాగు చేసుకుంటున్నం
- జర మా బతుకులను ఆగం చేయొద్దు
- మీరిచ్చే చెప్రాసీ ఉద్యోగాలు మాకొద్దు
- భూమి లాక్కుంటే ఇంటిల్లిపాది చస్తం
- తీవ్ర ఆవేదనతో అప్పాయిపల్లి రైతులు

వికారాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ప్రాణాలు పోయినా భూములు ఇచ్చేదే లేదని, తమ బతుకంతా ఈ భూముల మీదే ఆధారపడి ఉన్నదని కొడంగల్ మండలం అప్పాయిపల్లి అసైన్డ్ రైతులు తేల్చి చెప్తున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పారామెడికల్ కాలేజీ నిర్మాణానికి అప్పాయిపల్లిలోని సర్వే నంబర్ 19, 20లోని 47 మంది రైతుల 75.17 ఎకరాల › 2వ పేజీలో

### ఎట్టిపరిస్థితుల్లోనూ భూమిలివ్వం



మా నాయన నన్ను నారాయణపేట జిల్లాలోని పేదింటికి ఇచ్చిండు. మా పరిస్థితి చూసి ఇక్కడ్నే ఉండుమని రెండెకరాల భూమి బహుమతిగా ఇచ్చిండు. 30 ఏండ్లుగా పంటలు వేసుకుంటున్నం. మేం సచ్చిపోతే శవాలు పెట్టనీకే జాగా లేదు. మాకు గీ జాబులొద్దు. మా భూములే మాక్కావాలి. మాకు ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నడు. ఈ భూమి మీదనే ఆధారపడి బతుకుతున్నం. మమ్మల్ని ఏం చేసినా భూమిలివ్వం. - మోతీబాయి, అప్పాయిపల్లి

## అభివృద్ధిని అడ్డుకుంటే బహిష్కరణ

- ఓల్డ్ సిటీ మెట్రోపై కొర్రీలు పెడుతున్నరు
- అంతర్జాతీయస్థాయిలో నగరాభివృద్ధి: సీఎం
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



శనివారం బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, మేయర్ విజయలక్ష్మి తదితరులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నగరాభివృద్ధికి అడ్డుపడేలా కాళ్లల్లో కట్టెలు పెట్టేవారిని తప్పకుండా శిక్షిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బైరామల్‌గూడలో లెవల్-2 ఫ్లైఓవర్‌ను, ఉప్పల్ నియోజకవర్గంలో రెండు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ప్రారంభించిన సీఎం.. ప్యారడైజ్ నుంచి కండ్లకోయ మార్గంలో నిర్మించనున్న ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన చేశారు. బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీలో ఇటీవల శంకుస్థాపన చేసిన మెట్రో ప్రాజెక్టును కొందరు అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారని, ఇందుకు కేంద్రాన్ని ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. పేదలకు మెట్రోరైల్‌ను అందుబాటులోకి తెచ్చేలా నాగోల్ నుంచి ఎల్బీనగర్-ఒవైసీ హాస్పిటల్-చంద్రాయణగుట్ట నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రోను విస్తరించనున్నామని తెలిపారు. రవాణా › 2వ పేజీలో

### ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

తక్షణమే ఆమోదించిన రాష్ట్రపతి ముర్ము
ఎలక్షన్ల ముందు అనూహ్య పరిణామం › 7

### హైకమాండ్ అనుమతితోనే బీఆర్‌ఎస్‌తో చర్చలు

కూటముల్లో లేని పార్టీలతో గతంలోనూ పొత్తులు
మాయావతి ట్వీట్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు › 7
ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates
12 Eggs Retail Rate ₹ 59
Ex Farm Live Bird kg 112
Dressed with Skin kg 194
Retail Live Bird kg 134
Skin Less kg 221
Conditions Apply
Issued in the interest of consumers

## గురువుతోపాటే శిష్యుడు..

### పార్లమెంట్ ఎన్నికలయ్యాక బీజేపీలోకి రేవంత్!



- అమిత్‌షాకు హామీ ఇచ్చిన చంద్రబాబు!
- బీజేపీతో రేవంత్ మాటాముచ్చట అయిపోయాయి
- మున్సిపాలిటీ అవిశ్వాసాల్లో బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్
- ప్రభుత్వ ప్రకటనల్లో భట్టి ఫొటో ఎగిరిపోయింది
- మున్ముందు అమిత్‌షా, బాబు ఫొటోలు వస్తాయి
- తెలంగాణ దాచిదాచి దయ్యాల పాలైనట్టయింది
- మీడియాతో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

### భట్టి ఫొటో ఎగిరిపోయింది

రేవంత్ పత్రికల్లో ఇచ్చే అధికారిక ప్రకటనల్లో కూడా మార్పు వచ్చిందని సుమన్ అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి ఫొటో ఇప్పటికే అదృశ్యమయ్యిందని చెప్పారు. మొదట్లో భట్టి ఫొటో వేశారని, ఆ తర్వాత ఆయన ఫొటో, ఇందిరమ్మ ఫొటో కూడా తీసివేశారని వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ ప్రకటనల్లో అమిత్ షా, చంద్రబాబు ఫొటోలు ఉంటారని ఎద్దేవా చేశారు

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరటం ఖాయమని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెప్పారు. రేవంత్ గురువు చంద్రబాబు కూడా అమిత్‌షాకు ఈ విషయాన్ని చెప్పారని అన్నారు. రేవంత్ తమవాడేనని, ఎప్పుడంటే అప్పుడు పార్టీ జంప్ చేయటానికి సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చినట్టు ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, నన్నపనేని నరేందర్, బీఆర్‌ఎస్ నేతలు దేవీప్రసాద్, రాకేశ్‌కుమార్, గట్టు రాంచందర్‌రావుతో కలిసి ఆయన మీడియాతో › 2వ పేజీలో

### బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు

- మూడు పార్టీల సంయుక్త ప్రకటన
- సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం
- 17న సభ.. మోదీ హాజరు? › 5








## ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం
- ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ..
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మార్చి 9, (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించింది. 21 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయడానికి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బస్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2017 పీఆర్‌సీ, 2021 పీఆర్సీ ప్రకారం వేతనాలను సవరించాలని ఆర్టీసీ ఉద్యోగులు చేసిన అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1న 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2017 పేమెంట్ రివిజన్ కమిషన్ అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఏప్రిల్ 1, 2017 నుంచి 31.1 శాతం డీఏ కలిపి 21 శాతం ఫిట్‌మెంట్‌తో సర్దుబాటు చేసిన జీతం ఈ ఏడాది జూన్ 1 నుంచి చెల్లిస్తామని చెప్పారు. 2017లో పేస్కేల్ బకాయిలు › 2వ పేజీలో

## మూడు నెలలుగా జీతాల్లేవ్!

- వేతనాల కోసం పీహెచ్‌సీల వైద్యసిబ్బంది పడిగాపులు
- పల్లె దవాఖానల్లోని ఎంఎల్‌హెచ్‌పీలది అదే దుస్థితి
- కేంద్ర నిధులు రాలేదని రాష్ట్ర సర్కారు దాటవేత
- వైద్యమంత్రికి విన్నవించినా కనిపించని ప్రయోజనం
- ఆందోళన బాటలో వైద్యులు.. వైద్యానికి తిప్పలు
- ఏపీలో నెలనెలా జీతాలు.. తెలంగాణలోనే అవస్థలు



కరీంనగర్, మార్చి 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు అందుతున్నాయి అని ప్రకటించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, పల్లె దవాఖానాల్లో పనిచేసే మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ)లకు మాత్రం 3 నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. కాంగ్రెస్ సర్కారు పగ్గాలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు జీతాలు అందక సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద నియమితులైన వైద్యులే కాదు.. సెకండ్ ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు కూడా వేతనాలు నెలనెలా అందటం లేదు. ఏపీలో › 3వ పేజీలో